పర్యావరణ పరిరక్షణ ప్రతీ ఒక్కరి బాధ్యత



కోరుట్లలో ర్యాలీ నిర్వహిస్తున్న మున్సిపల్ అధికారులు

జగిత్యాలక్రైం: పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా అటవీశాఖ అధికారి రవిప్రసాద్ అన్నారు. గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని అటవీశాఖ కార్యాలయం నుంచి జిల్లా కేంద్రంలోని ప్రధాన వీధుల గుండా కలెక్టరేట్ వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఎర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని,, అడవుల సంరక్షణ కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో అటవీశాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

జగిత్యాల: పర్యావరణ పరిరక్షణప్రతి పౌరుని బాధ్యత అని బీజేపీ జిల్లా అధ్యక్షుడు యాదగిరి బాబు అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని సీతారామాలయంలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు తిరుపతి, అనుమండ్ల కృష్ణహరి పాల్న్నారు.

జగిత్యాల: పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ గూడూరి హేమంత్ అన్నారు. గురువారం వైద్య కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు.

కోరుట్ల: పట్టణంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ శ్రీనివాస్, డీఎంఅండ్ హెచ్‌వో, డీఈ, ఏఈ,మెప్మా ఆర్పీలు, మహిళా సంఘాల సభ్యులు,మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

కోరుట్ల రూరల్: పర్యావరణ పరిరక్షణ ప్రతీ ఒక్కరి బాధ్యత అని ఎంపీడీవో ఓదెల రామకృష్ణ అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మండలంలోని నాగులపేట, సంగెం గ్రామాల్లో మొక్కలు నాటారు.కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

మెట్‌పల్లి: ప్లాస్టిక్ వాడకం వల్ల పర్యావరణానికి తీవ్ర నష్టం కలుగుతోందని కమిషనర్ మోహన్ పేర్కొన్నారు. పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం స్థానిక పెద్ద చెరువు కట్టపై మున్సిపల్ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు.

రాయికల్: పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతీ ఒక్కరు మొక్కలు నాటాలని బల్దియా కమిషనర్ మనోహర్ గౌడ్ అన్నారు. పర్యావరణ దినోత్సవం సందర్భంగా గురువారం పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. రాయికల్ ఎఫ్ఆర్వో భూమేశ్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు.

సారంగాపూర్: పర్యావరణాన్ని పరిరక్షిస్తేనే మానవ మనగడ సాధ్యమని ఎంపీడీవో చౌడారపు గంగాధర్ అన్నారు. గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మండలంలోని అర్పపల్లి, లక్ష్మీదేవిపల్లి గ్రామాల్లో ఉపాధిహామీ కూలీలతో కలిసి మొక్కలు నాటారు.

ధర్మపురి: పర్యావరణాన్ని కాపాడుట ప్రతీ ఒక్కరి బాధ్యత అని మున్సిపల్ కమిషనర్ రాజశేఖర్ అన్నారు. ప్రపంచ పర్యావరణం దినోత్సవం సందర్భంగా ధర్మపురి మున్సిపల్ కేంద్రంలో, కొరండ్ల గ్రామాల్లో మున్సిపల్‌శాఖ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ గంగాధర్, సిబ్బంది,నాయకులు పాల్గొన్నారు.

మొక్కలు నాటిన బీజేపీ నాయకులు

కోరుట్ల టౌన్: ప్రపంచపర్యావరణ దినోత్సవం సందర్భంగా మున్సిపల్ పరిధిలోని యెఖీన్‌పూర్ గ్రామంలో బీజేపీ ఆధ్వర్యంలో గురువారం మొక్కలు నాటారు. కార్యక్రమంలో పట్టణ బీజేపీ అధ్యక్షుడు బింగి వెంకటేష్, నాయకులు సుదవేణి మహేష్, ఎర్ర రాజేందర్, ఇట్యాల నవీన్, పాల్గొన్నారు.

పెగడపల్లి:పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతని బీజేపీ నాయకులు పేర్కొన్నారు. మండలంలోని నందగిరిలోని ఎల్లమ్మ గుడి ఆవరణలో గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు మోహన్‌రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి సత్యం,నాయకులు పాల్గొన్నారు.

భూ భారతి చట్టంతో భూ సమస్యలు పరిష్కారం


దరఖాస్తులు స్వీకరిస్తున్న కోరుట్ల ఆర్డీవో

కథలాపూర్: భూ భారతి చట్టంతో భూమి సమస్యలు పరిష్కారమవుతాయని కోరుట్ల ఆర్డీవో జీవాకర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం కథలాపూర్ మండలం దూలూర్, బొమ్మెన గ్రామాల్లో భూ భారతి చట్టంపై గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భూమి సమస్యలుంటే రైతులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. రైతుల సందేహాలను నివృత్తి చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ వినోద్, డెప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్, ఆర్ఐలు నాగేశ్, సోహేల్ పాల్గొన్నారు.

రాయికల్: భూ భారతి ద్వారా గ్రామాల్లోని భూసమస్యలు పరిష్కారం అవుతాయని తహసీల్దార్ నాగార్జున అన్నారు. గురువారం రాయికల్ మండలం ఆలూర్ వస్తాపూర్ గ్రామాల్లో భూ భారతి రెవెన్యూ సదస్సుల్లో పాల్గొన్నారు.

పెగడపల్లి: మండలంలో చేపట్టిన రెవెన్యూ సదస్సులు కొనసాగు తున్నాయి. ఇందులో భాగంగా గురువారం ల్యాగలమర్రి, లింగాపూర్ గ్రామాల్లో అధికారులు సదస్సులు నిర్వహించి రైతుల నుంచి భూ సమస్యలపై ఆర్జీలు స్వీకరించారు. ఏఎంసీ చైర్మన్ రాములుగౌడ్, తహసీల్దార్ రవీందర్, డిప్యూటీ తహసీల్దార్ లాస్యశ్రీ పాల్గొన్నారు.

మేడిపల్లి: మండలంలోని దమ్మన్నపేట గ్రామము, భీమారం మండలంలోని వెంకట్రావుపేట గ్రామంలో రెవిన్యూ సదస్సులు నిర్వహించారు. భూ సమస్యలపై రైతుల నుంచి తహసీల్దార్, సిబ్బంది ఆర్జీలను స్వీకరించారు.

ధర్మపురి: మండలంలోని నాగారంలో రెవెన్యూశాఖ వారి ఆధ్వర్యంలో బుగ్గారం తహసీల్దార్ ధర్మపురి ఇన్‌చార్జి మాజిద్ ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా భూ సమస్యలున్నా రైతులు, అర్జీలను సమర్పించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్‌పర్సన్ చిలుముల లావణ్య, ఉపాధ్యక్షుడు నర్సింహులు, సిబ్బంది పాల్గొన్నారు.

'రాళ్లవాగు' కుడికాలువకు మరమ్మతులు పూర్తి


గండిని మరమ్మతులు చేయించిన అధికారులు

కథలాపూర్: మండలం పరిధిలో 3,500 ఎకరాలకు నీరందించే రాళ్లవాగు ప్రాజెక్టు కుడికాలువకు గండి పడిన చోట నీటిపారుదలశాఖ అధికారులు ఇటీవలే మరమ్మతులు చేయించారు. కాలువకు గండిపడిన చోట ప్రతీ ఏటా అధికారులు మరమ్మతులు చేయిస్తున్నా.. కొన్నిరోజులకే గండిపడటంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రాజెక్టు కుడికాలువ చివరి వరకు నీరందకుండా గండి కొడుతున్నారని ఆయకట్టు రైతులు ఆరోపిస్తున్నారు. కుడికాలువకు గతేడాది పడిన గండిని పూడ్చివేయించి, కాలువలో పేరుకుపోయిన పిచ్చిమొక్కలను తొలగించే పనులు గురువారంతో పూర్తయ్యాయి. ఈసారైనా రాళ్లవాగు ప్రాజెక్టు చివరి ఆయకట్టు వరకు నీరందుతాయా లేదోనని రైతుల్లో ఆందోళన చెందుతున్నారు. నీటిపారుదలశాఖ అధికారులు దృష్టిసారించి కాలువకు గండి పడుతున్న విషయంలో అన్ని కోణాల్లో విచారణ చేపట్టి రక్షణ చర్యలు తీసుకోవాలని మండల రైతులు కోరుతున్నారు.

ధరణితో రైతులకు ఇబ్బంది

కోరుట్ల రూరల్/ఇబ్రహీంపట్నం: ధరణి పోర్టల్ ద్వారా రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు అన్నారు. మండలంలోని గుమ్లాపూర్, వెంకటాపూర్‌లో, ఇబ్రహీంపట్నం మండలంలోని అమ్మక్కపేట గ్రామాల్లో జరిగిన భూ భారతీ రెవెన్యూ సదస్సుల్లో గురువారం పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కొంతం రాజం, జిల్లా బీసీసెల్ అధ్యక్షుడు గడ్డం వెంకటేష్ గౌడ్, కరుకురు నర్సయ్య, తహసీల్దార్ వరప్రసాద్, డిప్యూటీ తహసీల్దార్ ప్రసాద్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వెంకట్‌రెడ్డి, నాయకులుపాల్గొన్నారు.

టీబీ వ్యాధిగ్రస్తులకు మందులు పంపిణీ

మెట్‌పల్లి: టీబీ వ్యాధిగ్రస్తులకు ప్రభుత్వం ఉచితంగా మందులను ఇవ్వడంతో పాటు పోషణ భత్యం కూడా అందిస్తుందని జిల్లా టీబీ అధికారి డాక్టర్ శ్రీనివాస్ అన్నారు. టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా పట్టణంలో గురువారం వ్యాధి నిర్ధారణ పరీక్షల శిబిరాన్ని నిర్వహించారు. వ్యాధి లక్షణాలు ఉన్నవారు తప్పనిసరిగా పరీక్షలు చేయించుకోవాలన్నారు. వంద రోజుల ప్రణాళికలో భాగంగా ప్రతి వార్డులో శిబిరాలు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో అర్బన్ వైద్యాధికారి వాణి రెడ్డి, సిబ్బంది జగన్నాథం, అంజనేయులు, రంజిత్,లత, పద్మ ఉన్నారు.

ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఉప వైద్యాధికారి తనిఖీ

మెట్‌పల్లి: పట్టణంలోని శ్రీలక్ష్మీ, రిషిత ఆసుపత్రులను గురువారం జిల్లా ఉప వైద్యాధికారి శ్రీనివాస్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిటిజన్ చార్టర్, టారిఫ్ బోర్డ్‌ను కనపడే విధంగా ప్రదర్శించాలని నిర్వాహకులకు సూచించారు. ఆయన వెంట సీనియర్ అసిస్టెంట్ ఖుత్బుద్దీన్ ఉన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

జగిత్యాల: జిల్లా కేంద్రంలోని తెలంగాణ సాంఘీక సంక్షేమ మహిళ గురుకుల డిగ్రీ కళాశాలలో 2025-26 విద్యా సంవత్సరానికి గాను అడ్మిషన్లకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ గునుక శ్రీలత తెలిపారు. ఎంపీసీ, ఎంఎస్‌టీ సీఏస్, బీజెడ్సీ, ఎంజెడ్సీ, ఫుడ్‌సైన్స్, బీకాం కంప్యూటర్, బీఏ మొదటి సంవత్సరం డిగ్రీ కోర్సుల్లో ఇంగ్లీష్ మీడియం ప్రవేశాల కోసం అర్హత గల మహిళ అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నామని తెలిపారు. దరఖాస్తులు ఈనెల 23 చివరి తేదీ అని, మరిన్ని వివరాల కోసం 9000364889 నంబర్లలో సంప్రదించాలని పేర్కొన్నారు.

విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలి


బడిబాటలో హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు

కథలాపూర్: ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులను చేర్పించాలని కథలాపూర్ స్కూల్ కాంప్లెక్స్ హెచ్‌ఎం అర్జున్ కోరారు. కథలాపూర్ మండలం ఊట్‌పెల్లిలో గురువారం ప్రభుత్వ ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో బడిబాట నిర్వహించారు. ఉపాధ్యాయులు గ్రామంలోని ప్రధానవీధుల గుండా ర్యాలీ చేశారు. విద్యార్థుల ఇళ్ల వద్దకు వెళ్లి అడ్మిషన్లు తీసుకున్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎంలు రాజయ్య, మామిడిపెల్లి శ్రీనివాస్‌రెడ్డి, అంబటి రవి, పరమేశ్వర్, ఉపాధ్యాయులు, సీఆర్‌పీలు పాల్గొన్నారు.

మహాలక్ష్మీ విగ్రహ ప్రతిష్ఠలో ఎమ్మెల్యే పూజలు


పూజలు చేస్తున్న ఎమ్మెల్యే సంజయ్‌కుమార్

జగిత్యాలరూరల్: జగిత్యాల రూరల్ మండలం అంతర్గాంలో నూతనంగా నిర్మించిన శ్రీ మహాలక్ష్మీ అమ్మవారి ఆలయంలో గురువారం విగ్రహ ప్రతిష్ఠ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్‌కుమార్, మాజీ మంత్రులు రాజేశం గౌడ్, సుద్దాల దేవయ్య పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ జితేందర్ రావు, నాయకులు పాల్గొన్నారు.

శ్రీనివాస్‌రెడ్డికి పీఎంఏవై హౌసింగ్ అవార్డు


అవార్డు అందిస్తున్న దీక్షితదాస్

మెట్‌పల్లి: కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద ఎక్కువ మంది లబ్ధి పొందేలా కృషి చేసిన పట్టణానికి చెందిన తుమ్మల శ్రీనివాస్‌రెడ్డికి అవార్డు దక్కింది. సంజనాష్ అరన్య ప్రైవేట్ లిమిటెడ్‌ను ఏర్పాటు చేసి శ్రీనివాస్‌రెడ్డి పలు ప్రాంతాల్లో ఎక్కువ మందికి పీఎంఏవై కింద నివాసాలు నిర్మించారు. అతని సేవలను గుర్తించిన అరుక్కస్ మీడియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ గురువారం ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో నేషనల్ హౌసింగ్ బ్యాంక్ మాజీ సీఎండీ దీక్షిత దాస్ చేతుల మీదుగా ఆయనకు అవార్డును అందజేసి అభినందించారు.


మిస్సింగ్ కేసు నమోదు

మెట్‌పల్లిరూరల్: మెట్‌పల్లి మండలం వెల్లులకు చెందిన బోదాసు నళిని కనిపించకపోవడంతో కుటుంబసభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసినట్లు ఎస్సై కిరణ్‌కుమార్ తెలిపారు. నళిని బుధవారం తన అత్తగారి ఇంటి నుంచి బయలుదేరి ఇంటికి రాలేదని,బంధువుల ఇళ్లలో వెతికిన ఆచూకీ దొరకలేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. నళిని అక్క మౌనిక ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

విద్యుదాఘాతంతో గేదె మృతి

మేడిపల్లి: భీమారం మండలంలోని ఒడ్యాడ్‌లో లింగంపల్లి గంగనర్సయ్యకు చెందిన పాడి గేదె గురువారం తెల్లవారు జామున మేతకు వెళ్లి ప్రమాదవశాత్తు విద్యుత్ తీగలు తగిలి షాక్‌తో అక్కడికక్కడే మృతి చెందింది. లక్ష రూపాయల విలువగల పాడి గేదె మృతి చెందిందని, ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడు వేడుకున్నాడు.

ఎరువులు, రసాయనాలు తగ్గిస్తేనే మేలు


అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్తలు

కోరుట్ల రూరల్: పంటల సాగులో ఎరువులు, రసాయనాలు తగ్గిస్తేనే మేలని పొలాస ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం శాస్త్రవేత్తలు అన్నారు. రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమంలో భాగంగా మండలంలోని జోగిన్‌పెల్లి, సంగెం గ్రామాల్లో పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించారు. ఎరువులు మితంగా వాడటం వలన లాభాలు, రసాయనాలు తగ్గించటం వల్ల ఖర్చు ఆదా అవుతుందని పేర్కొన్నారు. పంట మార్పిడి వల్ల అదిక లాభాలు పొందవచ్చని శాస్త్రవేత్తలు సూచించారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు శ్రీనివాస్, రజినీదేవి, స్వాతి, గోప్యానాయక్,మండల వ్యవసాయ అధికారి నాగమణి ఏఈవోలు నరేశ్, రాఘవేంద్ర, నాయకులు, రైతులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు


మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ లత

జగిత్యాలరూరల్: గ్రామాల్లో రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు అదనపు కలెక్టర్ బీఎస్.లత పేర్కొన్నారు. జగిత్యాల రూరల్ మండలం పోరండ్ల లో గురువారం జరిగిన రెవెన్యూ సదస్సులో పాల్గొని మాట్లాడుతూ.. రెవెన్యూ సదస్సులు నిర్వహించి, భూ సమస్యలు పరిష్కారం కాగానే, భూ భారతిలో నమోదు చేసి రైతులకు వివరాలు అందజేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీని వాస్, ఆర్ఐలు భూమయ్య, శంషోద్దీన్, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వాసుపత్రిలో వంద ప్రసవాలు లక్ష్యం


మాట్లాడుతున్న ప్రమోద్ కుమార్

కోరుట్ల రూరల్: కోరుట్ల ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో జూన్ నెలలో 100 ప్రసవాలు జరిగేలా చర్యలు చేపట్టాలని జిల్లా వైద్య అధికారి డాక్టర్ ప్రమోద్ అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో గురువారం కథలాపూర్, అయిలాపూర్ అంబారిపేట పీహెచ్‌సిల వైద్యులు, సూపర్‌వైజర్లు , ఆశా, ఏఎన్ఎం లతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా మాతా శిశు సంరక్షణ అధికారి డాక్టర్ జైపాల్ రెడ్డి, కోరుట్ల ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్ సునీత రాణి, గైనకాలజిస్టులు, సూపర్‌వైజర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆరోగ్య శిబిరాలను వినియోగించుకోవాలి


వైద్యపరీక్షలు చేస్తున్న బృందం

జగిత్యాల: ప్రభుత్వం నిర్వహిస్తున్న ఆరోగ్య శిబిరాలను వినియోగించుకోవాలని డిప్యూటీ డీఎంహెచ్‌వో శ్రీనివాస్ అన్నారు. గురువారం జగిత్యాల కొత్త బస్టాండ్‌లో కార్మికుల అడ్డాలో కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు హెచ్ఐవీ, టీబీ, మధుమేహం, రక్తపోటు వంటి పరీక్షలు నిర్వహించుకోవాలన్నారు. ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం వహించవద్దన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ శ్రీనివాస్, వైద్య సిబ్బంది ఉన్నారు.

తాత్కాలిక రోడ్డు పునరుద్ధరించాలి


వినతిపత్రం ఇస్తున్న సోఫీ మజీద్ ప్రతినిధులు

కోరుట్ల: పట్టణ శివారులోని కోరుట్ల-సంగెం గ్రామాల మధ్య గల పెద్ద వాగులో ఇటీవల వర్షానికి కొట్టుకు పోయిన తాత్కాలిక రోడ్డుకు మరమ్మతు చేపట్టాలని సోఫి మజీద్ ప్రతినిధులు గురువారం మున్సిపల్ మేనేజర్ శ్రీనివాస్‌కు వినతిపత్రం సమర్పించారు. బక్రీద్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులు ప్రార్థనల కోసం మజీద్‌కు వెళ్తారని, అంతేకాకుండా రైతులు పొలం పనులకు, ఖబ్రస్తాన్ కూడా వాగు అవతలి ఒడ్డుకు ఉండటం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వినతిపత్రంలో పేర్కొన్నారు. కార్యక్రమంలో హబీబ్ సాహెబ్, జహంగీర్ చాంద్‌పాషా, ఫసియెద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

రైతులు గుర్తింపుకార్డుకు పేర్లు నమోదు చేసుకోవాలి

జగిత్యాలరూరల్: గ్రామాల్లోని భూములు ఉన్న రైతులు గుర్తింపు కార్డు నమోదు చేయించుకోవాలని జగిత్యాల సింగిల్ విండో చైర్మన్ పత్తిరెడ్డి మహిపాల్ రెడ్డి అన్నారు. గురువారం జగిత్యాల రూరల్ మండలం మోరపల్లిలో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టే సంక్షేమ పథకాల కోసం గుర్తింపు కార్డులు రానున్న రోజుల్లో ఉపయోగపడతాయన్నారు. ప్రతి రైతు వ్యవసాయాధికారులను కలిసి తమ గుర్తింపు కార్డు పొందాలన్నారు. కార్యక్రమంలో ఏఈవో శ్రీనివాస్, గ్రామ రైతులు పాల్గొన్నారు.



కోరుట్ల రూరల్: మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో చెత్త పేరుకు పోయింది. గత కొంత కాలంగా చెత్త తొలగించటంలేదు. టాయిలెట్ల సమీపంలోనే ఉన్న చెత్తను తొలగించటంలేదు. గ్రామాల్లో చెత్త తొలగించేందుకు చర్యలు తీసుకోవలసిన అధికారి కార్యాలయం ఆవరణలోనే చెత్త శుభ్రం చేయకపోవటం గమనార్హం. వెంటనే చెత్తాచెదారం తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
ఓదెల రామకృష్ణ, ఎంపీడీవో కోరుట్ల, సెల్ నం: 9849900097

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9705346639, 9440061630, 9705346643

అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు


ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్‌లతో లబ్ధిదారులు, జువ్వాడి నర్సింగరావు, కాంగ్రెస్ నాయకులు

కోరుట్ల రూరల్/మల్లాపూర్: అర్హులైన నిరుపేదలందరికీ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల మంజూరు చేస్తుందని కాంగ్రెస్ కోరుట్ల నియోజకవర్గ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు అన్నారు. మండలంలోని అయిలాపూర్, మల్లాపూర్ మండలం రాఘవపేటలో గురువారం ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందించారు.ఈ సందర్భంగా నర్సింగరావు మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నామ మాత్రంగా ఆ పార్టీ కార్యకర్తలకే ఇండ్లు ఇచ్చారని పేర్కొన్నారు. విడతల వారీగా అర్హులందరికీ తమ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు ఇస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమాల్లో ఏఎంసీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొంతం రాజం, సింగిల్‌విండో చేర్మెన్ సాయిరెడ్డి, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఎలాల జలపతిరెడ్డి, మాజీ ఎంపీపీ నల్ల రాజన్న, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అమృత, డీసీసీబీ డైరెక్టర్ తక్కల్ల నరేశ్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ అంతడపుల పుష్పలత నర్సయ్య, వైస్ చైర్మన్ ఇట్టెడి నారాయణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినికి అభినందన


విద్యార్థినిని అభినందిస్తున్న ఎంఈవో

ధర్మపురి: పట్టణంలోని మండల విద్యా వనరుల కేంద్రంలో మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్షల్లో మొదటి ర్యాంకు సాధించిన విద్యార్థినికి మండల విద్యాధికారి సీతామహాలక్ష్మి అభినందించారు. మండలంలోని బూరుగుపల్లెలోని ప్రభుత్వ పాఠశాలకు చెందిన బోడుక మిథున ర్యాంకు సాధించింది. ఆడపిల్లలు అవనికి వెలుగని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించడం జరుగుతుందని తెలిపారు.కార్యక్రమంలో హెచ్‌ఎం రాజయ్య, వనిత, రాజ్‌కుమార్, సత్యనారాయణ, శోభ తదితరులు పాల్గొన్నారు.

ఎంఎంఎస్‌కు విద్యార్థుల ఎంపిక

జగిత్యాల రూరల్: మండలంలోని కండ్లపల్లి తెలంగాణ మోడల్ స్కూల్‌కు చెందిన 12 మంది విద్యార్థులు ఎంఎంఎస్ స్కాలర్‌షిప్‌కు ఎంపికై నట్లు ప్రిన్సిపాల్ సరితాదేవి తెలిపారు. 12 మంది విద్యార్థులు ఎంపిక కావడం సంతోషంగా ఉందని ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్ నగేశ్, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

భూపతిపూర్ విద్యార్థులు..

రాయికల్: మండలంలో భూపతిపూర్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న మామిడిపల్లి మణికంఠ, చీపి విష్ణులు ఎన్ఎంఎస్ స్కాలర్షిప్ కు ఎంపికైనట్లు హెచ్‌ఎం రమణి తెలిపారు.

మున్నూరుకాపు సంఘం అధ్యక్షుడిగా మహేశ్

రాయికల్: మండలం తాట్లవాయి మున్నూరుకాపు సంఘం అధ్యక్షుడిగా ఎనుగంటి మహేశ్ గురువారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సంఘ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో సభ్యులు పాల్గొన్నారు.

బాధ్యతలు స్వీకరించిన తహసీల్దార్


నాగార్జున

రాయికల్: మండల తహసీల్దార్‌గా నాగార్జున గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల, బల్దియా ప్రజలకు పారదర్శంగా సేవలు అందిస్తామని దళారులను నమ్మి మోసపోవద్దని తెలిపారు.

మావోయిస్టులతో చర్చలు జరపాలి

మల్లాపూర్: కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్‌ను నిలిపి వేసి మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని కాంగ్రెస్ బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయిని హన్మాండ్లు గురువారం ఓ ప్రకటనలో కోరారు. దివంగత మాజీ ఎమ్మెల్యే కొమిరెడ్డి రాములు నక్సలైట్లు జనజీవన స్రవంతి కలవాలని, ప్రజల కోసం ప్రజాస్వామ్య పద్ధతిలోనే పోరాటం చేయాలని విజ్ఞప్తి చేసిన విషయాన్ని గుర్తుచేశారు. వెంటనే కాల్పుల విరమణ ఒప్పందాన్ని కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలని కోరారు.

నల్ల పోచమ్మకు బోనాలు


బోనాలతో ఊరేగింపుగా వస్తున్న మహిళలు

ధర్మపురి: మండలంలోని రామయ్యపల్లెలోని నల్లపోచమ్మకు రామయ్యపల్లె వాసులు బోనాలతో అమ్మవారికి సమర్పించారు. నూతన ఆలయంలో కొలువు దీరిన అమ్మవారు ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా గ్రామంలోని మహిళలు పెద్ద ఎత్తున డప్పుల చప్పుళ్లతో ఊరేగింపుగా తరలివెళ్లి అమ్మవారికి నైవేద్యాలు సమర్పించి మొక్కులు చెల్లించారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
జగిత్యాల జిల్లా:
9951602934, 9000308905
Office mail : knrjagati@gmail.com

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
జగిత్యాల: సంపత్ - 9676406002
ధర్మపురి: వెంకటేష్ - 8008019205
కోరుట్ల: సురేశ్ - 7997958210
టోల్ ఫ్రీ నెం.: 1800 425 9899